# మహిళలకు సర్కారు సారె..



పోచారం మున్సిపాలిటీ 4వవార్డులో బతుకమ్మ చీరలను కౌన్సిలర్లతో కలిసి మహిళలకు అందజేస్తున్న చైర్మన్ బి.కొండల్‌రెడ్డి

- పల్లెపల్లెన జోరుగా బతుకమ్మ చీరల పంపిణీ
- ఉత్సాహంగా తరలివస్తున్న మహిళలు

**ఘట్‌కేసర్,అక్టోబర్6:** ఆడబిడ్డలకు ప్రభుత్వం బతుకమ్మ సారె చీరను అందజేసి అన్ని వర్గాల పర్వదినాలను సమాన దృష్టితో చూస్తుందని పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి అన్నారు.ప్రభుత్వం మున్సిపాలిటీకి అందజేసిన 3,300 బతుకమ్మ చీరలను కౌన్సిలర్లతో కలిసి శుక్రవారం చైర్మన్ ఆయా వార్డుల్లోని మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని, అన్నారు.సీఎం కేసీఆర్ తెలంగాణ పర్వదినాలను గుర్తించి అన్ని పండుగలకు చేయుతనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వేమనరె డ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లుమహేశ్,ధనలక్ష్మి,రాజశేఖర్,సాయిరెడ్డి,శైలజ,బాల్‌రెడ్డి,వెంకటేశ్ గౌడ్,శ్రీలత, మ మత,బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ బాలేష్,ప్రధాన కార్యదర్శి శేఖర్, నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

### కీసర మండలంలో..

**కీసర:** కీసర మండలం చీర్యాల్, భోగారం గ్రామాల్లో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరలను ఎంపీపీ ఇందిరలక్ష్మీనారాయణ ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దసరా కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో చీర్యాల్, భోగారం సర్పంచ్‌లు ధర్మేందర్, కవితజైహింద్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### దమ్మాయిగూడ మున్సిపాలిటీలో..

**మేడ్చల్ కలెక్టరేట్:** సీఎం కేసీఆర్ అందిస్తున్న బతుకమ్మ కానుకలకు మహిళల నుంచి అనూహ్య స్పందన వస్తుందని కౌన్సిలర్ సురేఖ భాస్కర్ గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ 5వ వార్డులో శుక్రవారం మహిళలకు కౌన్సిలర్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో నాయకురాలు సాయిలత, ఆర్‌పీ పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో బతుకమ్మ కానుకలను పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ పద్మాజగన్‌రెడ్డి

### గౌడవెల్లి గ్రామంలో..



చౌదరిగూడలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రమాదేవి రాములు గౌడ్

**మేడ్చల్ రూరల్:** ఆడపడుచులు గౌరవంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు కానుకలు అందిస్తున్న సీఎం కేసీఆర్‌ను మరువలేమని మేడ్చల్ మాజీ ఎంపీపీ పద్మాజగన్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో శుక్రవారం ఆమె మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ రాష్ట్రంలో గత పాలకులు ఎవరు పండుగలకు కానుకలు ఇచ్చిన దాఖలాలు లేవని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రమే ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుకలుగా చీరలను అందించి గౌరవిస్తున్నదన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు సదానంద్ గౌడ్, శివకుమార్, ప్రభాకర్, జ్యోతి, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాజు, నాయకులు రాజుగౌడ్, సింహాలు యాదవ్, గణేశ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### చౌదరిగూడలో ...

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 6:** మండల పరిధి చౌదరిగూడలో గ్రామ మహిళలకు శుక్రవారం చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు గౌడ్, ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మాజీ వార్డులు సభ్యులు లక్ష్మణ్ గౌడ్, స్వాతి రెడ్డి, కోఆప్షన్ సభ్యులు వెంకటేశ్, నాయకులు సందీప్‌రెడ్డి, విజయ్, మహిళలు, నాగజ్యోతి, కీర్తి, సితార, ఉష తదితరులు పాల్గొన్నారు.



దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని బండ్లగూడ 5వ వార్డులో మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న కొత్త సురేఖ భాస్కర్ గౌడ్



చీర్యాల్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీనారాయణ

## సీఎం అల్పాహార పథకం షురూ..



నాగారం 17వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులతో కలిసి అల్పాహారాన్ని తింటున్న చైర్మన్ చంద్రారెడ్డి

**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 6 :** నాగారం మున్సిపాలిటీ 17వ వార్డు ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు. చిన్నారులకు అల్పాహారాన్ని తినిపించి అనంతరం చైర్మన్ అల్పాహారాన్ని తిన్నారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సర్కారు బడిలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం అందించడం చాలా మంచి నిర్ణయం అని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కమిషనర్ రాజేందర్ కుమార్, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు లావణ్య శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, అధికారులు

## మురుగు రహిత నగరంగా తీర్చిదిద్దుతాం..

**జవహర్‌నగర్, అక్టోబర్ 6:** జవహర్‌నగర్‌ను మురుగు రహిత నగరంగా తీర్చిదిద్దుతున్నామని మేయర్ మేకల కావ్య అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని 15వ డివిజన్ ఆనంద్‌నగర్ కాలనీలోని మున్సిపల్ నిధులు రూ.10 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగభూషణం, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి మంత్రికి వినతి



మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్ గణేశ్, అర్చన కాలనీ వాసులు

**మేడ్చల్, అక్టోబర్ 6:** మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు పరిధిలో ఉన్న అర్చన కాలనీ సమస్యలను పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ తుడుం గణేశ్ ఆధ్వర్యంలో మంత్రి చామకూర మల్లారెడ్డికి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. కాలనీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సౌకర్యాల కల్పన, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అర్చన కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాములు, కోశాధికారి మన్మథరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమాన్లు, అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ,కమలాకర్‌రెడ్డి, అశోక్, విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ గౌడ్, గంగయ్య, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

## కీసరను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం..

**కీసర, అక్టోబర్ 6:**కీసరలో పంచాయతీ నిధులతో సీసీ రోడ్డు పనులకు శుక్రవారం సర్పంచ్ మాధురి వెంకటేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కీసర గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్‌శర్మ, వార్డు సభ్యులు రమేశ్‌యాదవ్, లలిత, నాయకులు రమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

## మహిళలకు మంత్రి మల్లారెడ్డి చేయూత

**ఘట్‌కేసర్,అక్టోబర్6:** ఉపాధి లేని కార్మిక మహిళలకు మంత్రి చామకూర మల్లారెడ్డి ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేస్తూ వారికి చేయూతనిస్తున్నారని ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులోని 30 మంది కార్మిక మహిళలకు శుక్రవారం చైర్‌పర్సన్ కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మంత్రి మల్లారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవీందర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దాసు, కుట్టుమిషన్ల సెంటర్ నిర్వాహకురాలు మంజుల,మహిళలు పాల్గొన్నారు.




12వ వార్డులో మహిళలకు కుట్టు మిషన్లను అందజేస్తున్న చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్.

### బొక్కొనిగూడలో పశు వైద్య శిబిరం

ఘట్‌కేసర్ పశువైద్యశాల ఆధ్వర్యంలో బొక్కొనిగూడలో శుక్రవారం పశువైద్య అధికారి డాక్టర్ పద్మిని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ ప్రారంభించారు. మొత్తం 80 పశువులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా రైతులకు మందులను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సంగీత,మండల రైతు సమితి అధ్యక్షుడు అంజిరెడ్డి,పశువైద్యశాల సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 6:** నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ డాక్టర్ చామకూర భద్రారెడ్డి తెలిపారు. మండల పరిధి చౌదరిగూడలోని ఎస్సీ కాలనీలో రూ. 15 లక్షల సొంత నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, మాజీ సర్పంచ రాములు గౌడ్, ఉప సర్పంచ్ మహేందర్ గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు లక్ష్మణ్ గౌడ్, స్వామి దాసు, సుధాకర్, నాయకులు సందీప్ రెడ్డి, నాగేశ్, విజయ్ నాగరాజు, గణేశ్ పాల్గొన్నారు.



చౌదరిగూడ ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న భద్రారెడ్డి

## మల్లారెడ్డి యూనివర్సిటీతో టీ హబ్ ఒప్పందం



మల్లారెడ్డి యూనివర్సిటీతో టీ హబ్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు శుక్రవారం యూనివర్సిటీ వేదికగా వైస్ ఛాన్సలర్ వీఎస్‌కే రెడ్డి, టీ హబ్ సీఈవో మహంకాళి శ్రీనివాస్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.